# ప్రతీకారం

పల్లేటి బాలాజీ



అబ్బయ్యొస్తున్నాడ్రే కిట్టిగా...! ఎదురెళ్ళి పెట్టేబేడా తీస్కో! అన్న .నాన్నగారి కేకతో కొట్టంలోంచి పరుగున నాకెదురు వచ్చి సూట్ కేసు అందుకుంటూ -

"బాబో! మీరొత్తన్నట్లు కాకితో కబురంపుంటే రోడ్డు కాడ్నే కాస్కోనుండే వాడ్నే.." అన్నాడు కిష్టడు

"అనుకోకుండా బయలుదేరేశాను కిష్టా!" అన్నాను సూట్‌కేసు వాడికిస్తూ -

పట్నం నుంచి నేనెప్పుడు వూరుకొస్తున్నా ముందుగా ఇంటికి వుత్తరం రాస్తాను. దాన్ని చూసి కిష్టడ్ని బస్సు దగ్గరకు పంపుతారు. నా చిన్నప్పటి నుంచీ కిష్టడు మా యింటి దగ్గరే ఎంతో నమ్మకంగా పనిచేస్తున్నాడు. ఇంట్లో ఎంతమంది పాలేర్లు వున్నా కిష్టడంటే ప్రత్యేకంగా చూస్తారు. ఒళ్ళు దాచుకోకుండా పనిచేస్తాడు. మిగిలిన పాలేర్ల దగ్గర కూడా దబాయించి పని చేయిస్తాడు. అందుకనే కిష్టడ్ని ప్రత్యేకంగా చూస్తారు కాబోలు.

"ఏరా... పరీక్షలు బాగా రాశావా?" ఇంటి గుమ్మంలోకి అడుగు పెట్టడంతోటే గంభీరంగా ప్రశ్నించిన నాన్నగారి వంక చూడకుండా -

"ఆఁ !..." అని ముక్తసరిగా సమాధానం చెప్పి లోపల కెళ్ళిపోయాను.

నాన్నగారి బుర్రమీసాల వంక ఆయనగారి భీకర ఆకారం వంక చూడాలంటే చిన్నప్పటి నుంచీ భయమే! నాకేంటి మా వూళ్ళో వాళ్ళందరూ కూడా... "మీసాల వెంకట్రత్నం నాయుడుగార్తో మాటాడాలంటేనే భయమేత్తది" అంటుంటారు.

నాకే అవసరమొచ్చినా అమ్మతోనే మాట్లాడేవాడ్ని.

"బాబో మీ సదువు..." అంటూ నన్ను ఏదో ప్రశ్నించబోయిన కిష్టడు.

"ఒరేయ్ కిట్టిగా!.... కొట్టంలో మిగిలిన గొడ్లకు గెడ్డెయ్‌రా" అని వరండాలోంచి నాన్నగారు అరచిన కేకకు అదిరిపడి బయటకెళ్ళిపోయాడు.

నాన్నగారెప్పుడూ వరండాలోని వాలు కుర్చీలో కూర్చుని తాపీగా చుట్ట త్రాగుతూ పనులు పురమాయిస్తుంటారు. ఆయన వరండాలోంచి చూస్తే దొడ్లోని గొడ్లన్నీ కన్పించాల్సిందే! ఏ గొడ్డు ముందు గడ్డిలేదో ప్రత్యేకంగా చెప్పిమరీ వేయిస్తుంటారు. గొడ్లంటే ఆయన కెంతో ప్రీతి. పాలిచ్చే బర్రె లంటే మరీ ప్రీతి. 'పాడి కుండ నిండిన యింట్లో లక్ష్మీదేవి తాండవం చేస్తుందే!' అంటుంటారు అమ్మతో అప్పుడప్పుడూ. అందుకనే పాలిచ్చే బర్రెలకు వచ్చిగెడ్డి ప్రత్యేకంగా తెప్పించి మరీ వేయిస్తుంటారు.

పొలం పనులు చేసే ఒంగోలు గిత్తలకైతే బెల్లం అంబలి అరటి పళ్ళు నున్నతో కలిపి తినిపిస్తుంటారు.

"ఏంబాబూ ఇప్పుడేనా రావడం?" అని ఎంతో ఆప్యాయంగా అడిగింది అమ్మ.

"అవునమ్మా!" అన్నాను.

"వెళ్ళి మొహం కడుక్కో... టిఫిన్ రెడీగా వుంచుతాను" అంది అమ్మ.

"అలాగే నమ్మా!" అని లుంగీ కట్టుకొని బాత్రూంకెళ్ళి మొహం కడుక్కొని అమ్మ పెట్టిన టిఫిన్ తృప్తిగా తిని రెస్టు తీసుకునేందుకు మంచమెక్కాను.

★ ★ ★

"నమస్కారమండీ నాయుడుగారూ!" అంటూ వచ్చి నాన్న ఎదురుగా నిల్చున్నాడో వ్యక్తి. అతడి పక్కనే నలుగురు నిలబడి వున్నారు.

'నూడు...' అంటున్న ఆమె దగ్గరికి కెళ్ళి-

"చూడమ్మా ! ఇదిగో ఈ డబ్బుతో కిష్టడ్ని పట్నం తీసుకెళ్ళి డాక్టరుకు చూపించు" అని డబ్బు ఆమె చేతిలో పెట్టాను.

"బాబో...నిజ్జంగా...అపై మాటలు రాక చేతులెత్తి దణ్ణం పెట్టాడు కిష్టడు.

"నీ ఆరోగ్యం బాగా చూసుకో కిష్టా!" అని వెనుదిరిగాను.

నా మనస్సంతా ఏదో తెలియని బాధ ఆక్రమించింది.

* * *

ఉదయం నేను నిద్ర లేచి పెరట్లోని వేపచెట్టు దగ్గరకెళ్ళి పుల్లించుకుంటుండగా-

"నమస్కారమండీ నాయుడుగారూ!" అంటూ నాన్న దగ్గరకొచ్చి నిలబడ్డాడో వ్యక్తి. అతడి వైపు చూసిన నేను.. ఈ మధ్య చింతలాపురంలో నాటకం వేసిన వ్యక్తిగా గుర్తించాను.

"కూర్చోవయ్యా కూర్చో.... మా ఊళ్ళో నాటకం వేసినప్పుడు మంచి ఏర్పాట్లు చేశావయ్యా!" అభినందించాడు నాన్న.

"ఏదో తమలాంటి పెద్దల సహాయ సహకారాలుండబట్టే" అన్నాడావ్యక్తి.

"ఆ...ఏంటి సంగతులు" తాపీగా చుట్ట వెలిగిస్తూ అడిగాడు నాన్న.

"చింతలాపురంలో కురుక్షేత్రం వేశాం కదా...మనూళ్ళో కూడా ఏదన్నా నాటకం వేద్దామని" అన్నాడా వ్యక్తి.

"మీరు నా ఊళ్ళో నాటకమే వేయాలనుకుంటే నా వైపు నుంచి పూర్తి సహాయం ఉంటుంది. అంటే నాటకానికయ్యే ఖర్చులన్నీ నేనే భరిస్తాను." అని భరోసా ఇచ్చాడు నాన్న.

"మీ ఊర్లో నాటకం వేసేటప్పుడు కూడా మా దగ్గర ఖర్చు పెట్టిస్తారా మీరు?" అని నాన్నని పొగిడి "ఇంతకీ...మనూర్లో ఏ నాటకమేస్తే బాగుంటుంది?" అని ప్రశ్నించాడు..

చుట్ట పొగపీలుస్తూ ఆలోచించసాగాడు నాన్న.

"కొన్ని సంవత్సరాలుగా ఈ ఇంటి కోసం తన కండలన్నీ కరిగించాడు కిష్టడు. అలాంటి వాడు జబ్బు పడి డబ్బడిగితే కచ్చితంగా ఇవ్వనని తెగేసి చెప్పాడు నాన్న. అలాంటి నాన్న ఈ రోజు ఈ రోజు ఎవడో వచ్చి నాటకం వేస్తున్నానంటే ఖర్చులన్నీ నేనే భరిస్తానని భరోసాయిచ్చాడు. ఏంటో ఈయన మనస్తత్వం?" అనుకుంటూ వళ్ళు తోముకోసాగాను.

"సతీ సావిత్రి వేస్తే ఎలా గుంటుందయ్యా?" చుట్ట ముక్కను పారేస్తూ అడిగాడు నాన్న.

"భేషుగ్గా ఉంటుందండీ... కాకపోతే..." అని అర్ధోక్తిలో ఆపాడు.

"ఆ...కాకపోతే?" ప్రశ్నించాడు నాన్న.

"యమధర్మరాజు వేషం తమరేస్తే తప్ప రాణించదు నాటకం!" ఠక్కున చెప్పాడతను.

"భలేవాడివయ్యా! నేను నాటకాలు వేసి చాలా రోజులయింది. ఇపుడు మళ్ళీ వేయడం అంటే కష్టం"

"వారం రోజులు రిహార్సలు చేస్తే అత్యద్భుతంగా



భార్య: ఏమండీ! మనం ఇందాక వెళ్ళిన ఆ చీరల షాపుకి మళ్ళీ వెళ్ళిరావాలండీ!"

భర్త: ఏం! అక్కడ తీసుకున్న చీరలు ఏమైనా మరిచి వచ్చామా!

భార్య: చీరలు కాదండి. మన చంటాడ్ని మరిచిపోయి వచ్చామండి!

-అంగర గోపాలకృష్ణ

నటించగలరు"

"నన్నొత్తిడి చెయ్యకయ్యా!" అని నవ్వాడు నాన్న. నాన్నగారి మొహంలో నవ్వు చూస్తుంటే ఆయనకు మనసులో నటించాలని కోరిక ఉన్నట్లుంది.

"లేదండీ... యమధర్మరాజు మీరెయ్యాలి" అన్నాడా వ్యక్తి

తప్పదన్నట్లుగా ...'సరే!' అన్నాడు నాన్న.

"సరే... వేస్తానండీ...పై ఆదివారం పెట్టుకుందాం నాటకం" అని చెప్పి లేచాడా వ్యక్తి.

"ఉండవయ్యా... ఫలహారం తిని వెళ్దువు గానీ" అని బలవంతంగా అతడ్ని కూర్చోబెట్టి అతడి దగ్గర టిఫిన్ తినిపించి మరీ వదిలాడు. అతడు వెళ్ళిన తర్వాత సతీసావిత్రి నాటకంలోని పద్యం కూనిరాగం తీయడం మొదలు పెట్టాడు నాన్న.

"ఎంత వయస్సు వచ్చినా ఈ రంగుపిచ్చి ఉన్నవాళ్ళు ఇంతే కాబోలు" అనుకున్నాను నాన్న వైపు చూస్తూ.

*****

నాన్న రోజూ రిహార్సిల్స్ కెళ్ళడం-

ఇంటి దగ్గర అప్పుడప్పుడూ గొంతెత్తి పాడ్డం చేస్తున్నాడు.

ఆరోజు సాయంత్రం నాటకం అనగా ఉదయాన్నే ఇంటికొచ్చిన చింతలాపురం వ్యక్తి-

"చూడండి నాయుడుగారూ! మీరు ఈ ఊరికి ప్రెసిడెంటు పెద్ద రైతు. మీరు నటించే నాటకం అంటే ఊరూర్నించీ జనం వస్తారు. అందుకని యమధర్మరాజు స్టేజి మీదకు వచ్చే సీను చాలా అట్టహాసంగా ఉండాలి. దాదాపు పాతిక మందిని తప్పెట్లు తాళాలు తీసుకురమ్మన్నాను. అంతే కాదు తమరు చెక్కదున్నపోతు మీద కాకుండా మాంచి నిజమైన దున్నపోతుమీదే స్టేజిమీదకొస్తే బాగుంటుందన్నారు నాటకం గురువు. మీ ఇష్టం" అన్నాడు.

రెండు నిమిషాలు ఆలోచించి-

"అలాగే!" అన్నాడు నాన్న. అతడు వెళ్ళిపోయాడు.

అంతే-

"రేయ్!" ఎంగిసిగా! మన దొడ్లోని దున్నపోతుని సుద్దంగా తోమి కడుగు. కొమ్ములకు రంగెయ్యి" అని హడావిడి చేశాడు నాన్న.

ఆ క్షణం నుంచీ దున్నపోతుని కడగడంలో నిమగ్నమయ్యాడు వాడు.

వానొస్తే తప్ప కరగని దున్నపోతు వంటి మీద మట్టిని రుద్ది రుద్ది కడిగాడు-

వచ్చగడ్డి మొహం ఎరగని ఆ దున్నపోతు కొమ్ములకు వచ్చరంగేశారు-

సాయంత్రానికి దున్నపోతును అందంగా అలంకరించారు.-

నాన్నగారి ఆజ్ఞానుసారం నేనే దగ్గరుండి నాటకం వేసే దగ్గరకు దున్నపోతుని తీసుకెళ్ళాను.

నాటకం చూడ్డానికి చాలా మంది జనం వచ్చి ఉన్నారు-

జనాల్లో ఓ మూల తల్లి ప్రక్కన కూర్చున్న కిష్టడ్ని చూసేసరికి-

"వాడు ఆరోగ్యంగానే ఉండి మా ఇంట్లోనే ఉండి ఉంటే- ఈ రోజు పెత్తనమంతా వాడిదేగా?" అనుకున్నాను.

"నాయుడుగారూ !మీరు దున్నపోతు మీదెక్కి రెడీగా ఉండండి" అన్నాడు రిహార్సల్ చేయించే గురువు.

"ఎప్పుడో చిన్నప్పుడు తమాషా కోసం దున్నపోతునెక్కానయ్యా! మళ్ళీ ఇపుడెక్కుతున్నా' అంటూ దున్నపోతుమీదెక్కాడు నాన్న.

ఇప్పుడు నాన్నని చూస్తుంటే అచ్చం యమధర్మంరాజులానే ఉన్నాడు-

"దున్నపోతు ముక్కుతాడు. గట్టిగా పట్టుకోరా ఎంగిసిగా!" పాలేర్ను దబాయించాడు నాన్న.

"నాయుడుగారూ !మీరు పడిపోకుండా ఉండడం కోసం కాళ్ళు రెండు కట్టేస్తే బాగుంటుందేమో?" అన్నాడు చింతలాపురం వ్యక్తి.

ఓ నిముషం ఆలోచించి 'సరే' అన్నాడు నాన్న.

అంతే వెంటనే తాళ్ళు తీసుకువచ్చి నాన్న కాళ్ళు రెండు దున్నపోతుకేసి బిగించి కట్టారు.

తప్పెట్లు వాయించే వాళ్ళు గడ్డి తగలబెట్టి తప్పెట చర్మాలకి సెగపడుతున్నారు బాగా శబ్దం వచ్చేందుకు.

'సీను రెడీ' అన్నారు-

తప్పెట్ల మోత మొదలయ్యింది.

మెల్లగా దున్నపోతు ముక్కుతాడు పట్టుకుని స్టేజిమీదకు తీసుకువెళ్ళారు.

తెర తొలగింది.

నాయుడుగారికి కర్పూర హారతులిచ్చారు.

"మీసాల వెంకటరత్నం నాయుడుకి జై"! మైకులోంచి అరిచారు. కూర్చున్న వారందరు కూడా అరిచారు- తప్పెట్ల మోత తారాస్థాయికి చేరుకుంది-

స్టేజి మీద నుంచి జనాలందరినీ చూసింది దున్నపోతు- ఎవ్వరూ ఊహించనంత వేగంగా ముక్కుతాడు విదిలించుకుని పరుగు లంఘించుకుంది దున్నపోతు-.

దానిపైన దిగడానికి వీలులేకుండా కట్టేసి ఉన్న నాన్న భయంగా కేకలేశాడు! నాన్న గారి కేకల్ని లెక్కచేయకుండా ముళ్ళ కంపల వైపు పరుగుతీసింది దున్నపోతు-

వెనకనే పరుగెట్టారు జనం - ఎలాగోలా కష్టపడి మొత్తం మీద దున్నపోతుని పట్టుకుని నిలేశారు- నాన్నగారి వళ్ళంతా గీచుకుపోయి రక్తం వస్తోంది-

"వెధవ దున్న...ఛూ!" అని కీకరించి ఉమ్మేశాడు నాన్న.

కిష్టడు కూడా అక్కడకు వచ్చి నాన్నగారి వంక దున్నపోతు వంక మార్చి మార్చి చూడసాగాడు వాడి చూపులు-

"నోర్లేనిదైనా నీ నోటికాడ పచ్చిగడ్డి పెరికేసిందానికి పెతీకారం తీరుసుకున్నావ్. నా కన్న నువ్వే గొప్పదానివి- ఏళ్ల తరబడి నా కండలన్నీ అల్లింటికే దారబోసినా జబ్బునపడ్డాక డబ్బులివ్వనని నాయుడోరు తెగేసి సెప్పినా నోరున్న నేను ఓ మాట కూడా అనలేకపోయా...నా కన్నా నువ్వే ఎంతో గొప్ప..." అని దున్నపోతుని అభినందించినట్లుంది.